క్లుప్తంగా

అమ్మవారికి ప్రత్యేక పూజలు


అమ్మవారికి అభిషేకం నిర్వహిస్తున్న భక్తులు

అడ్డతీగల: పవనగిరి క్షేత్రంలో కొలువైన గిరి దుర్గాభవానీకి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జ్యేష్ఠ అమావాస్య సందర్భంగా అమ్మవారికి అభిషేకాలు, హోమాలు, సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక పూజలు చేసినట్టు క్షేత్రం వ్యవస్థాపకులు తణుకు వెంకటరామయ్య చెప్పారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

చింతూరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023–24 విద్యా సంవత్సరానికి వివిధ గ్రూపుల్లో అడ్మిషన్ల నిమిత్తం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నటేకట ప్రిన్సిపాల్ రత్నమాణిక్యం ఓ ప్రకటనలో తెలిపారు. జూన్ 19 నుంచి 24వ తేదీ వరకు దరఖాస్తులను ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, 26 నుంచి 30వ తేదీ వరకు వెబ్ ఆప్షన్స్ ఎంపిక చేసుకోవాలని ఆయన తెలిపారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల కోసం కళాశాలలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసామన్నారు. బీఏ ఎకనామిక్స్‌లో–60, పొలిటికల్ సైన్స్‌లో–60, బీకాం జనరల్(కంప్యూటర్ అప్లికేషన్స్)లో–6 బీఎస్సీ కెమిస్ట్రీలో–40, కంప్యూటర్ సైన్స్‌లో–40, జువాలజీలో–40 సీట్లు అందుబాటులో ఉన్నట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. సుదీర్ఘ అనుభవం, ఉన్నత విద్యార్హతలు కలిగిన అధ్యాపకులతో బోధన ఉంటుందని, ప్రభుత్వ పథకాలు అందుతాయని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సాక్షి, పాడేరు: కిండంగి, పాడేరులోని 33/11కేవి విద్యుత్ సబ్‌స్టేషన్‌లలో పరిధిలో విద్యుత్ లైన్ మరమ్మతులు కారణంగా సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తూర్పు విద్యుత్ పంపిణీ సంస్థ పాడేరు ఈఈ అప్పారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పాడేరు పట్టణంతో పాటు సమీప ప్రాంతాల్లో సోమవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

నేడు వంతాలలో 'గడప గడపకు'

జి.మాడుగుల: మండలంలో వంతాల సచివాలయం పరిధిలో పాచెలి, కుమ్మరిగుంట, వంటలమామిడి, ముగమర్రి, కర్నపల్లి గ్రామాల్లో సోమవారం పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఎస్.మత్స్యకొండనాయుడు, ఉబ్బాసింగి ఎంపీటీసీ గబ్బాడి సన్యాసిదొర తెలిపారు. ట్రైకార్ చైర్మన్, ఎస్టీ సెల్ చైర్మన్, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ మండల కార్యవర్గం, నామినేటెడ్ పదవుల్లో ఉన్న వివిధ శాఖల చైర్మన్‌లు, డైరెక్టర్లు, సర్పంచ్‌లు వార్డు సభ్యులు సచివాలయ ఉద్యోగులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

గురుకుల కళాశాలలో సీట్ల భర్తీ పూర్తి

రాజవొమ్మంగి: రాజవొమ్మంగి గురుకుల జూనియర్ కళాశాలలో బైపీసీలో–40, ఎంపీసీలో–40, హెచ్‌ఈసీలో–40 సీట్లు ఉండగా, అన్ని భర్తీ అయినట్టు ప్రిన్సిపాల్ సలోమి చెప్పారు. ప్రస్తుతం వివిధ గ్రూపుల్లో ప్రవేశాలకు 30 వరకు దరఖాస్తులు వచ్చినట్టు పేర్కొన్నారు. ఇటీవల కళాశాలలో జరిగిన ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల్లో సెకండ్ ఇంటర్‌లో 69 మంది విద్యార్థినులు హాజరుకాగా వారిలో 44 మంది ఉత్తీర్ణులయ్యారని, ఫస్టియర్‌లో 68 మంది పరీక్ష రాయగా 28 మంది పాసైనట్టు తెలిపారు. ఇదిలా ఉండగా గురుకుల కళాశాలలో సీట్ల సంఖ్య పెంచాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ మేరకు కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు ఇటీవల ఐటీడీఏ పీవో సూరజ్ గనోరేను కలిసి సీట్ల పెంపునకు వినతిపత్రాలు ఇచ్చినట్టు పలువురు చెబుతున్నారు.

భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు

కశింకోట : నూకాంబిక అమ్మవారి ఆలయం ఆదివారం భక్తులతో కళకళలాడింది. వారపు పొద్దు, అమావాస్య కలిసి రావడంతో భక్తులు ఎక్కువగా తరలివచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు అమ్మవారికి చీరలు, రవికెలు, అరటి గెలలు, తల నీలాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు.

గట్టెక్కిన కష్టాలు

- ప్రమాదకర వాగులపై పూర్తయిన కల్వర్టులు
- కోట్లాది రూపాయలతో పనులు
- తీరిన రోడ్డు, రవాణా సమస్య
- ఆనందంలో గిరిజనం


అప్పలరాజుపేట వాగుపై వరద ప్రవాహం(ఫైల్)


అప్పలరాజుపేట వాగుపై పూర్తయిన కల్వర్టు

రాజవొమ్మంగి: మండలంలోని పలు ప్రాంతాల్లోని గెడ్డలు, వాగులుపై కల్వర్టులు, వంతెనలు స్థానికులు ఇబ్బందులు పడేవారు. వర్షాకాలంలో వాగులు దాటేందుకు అగచాట్లు తప్పేవి కావు. వాగు ఉధృతి తగ్గేవరకు వేచి ఉండాల్సిన పరిస్థితి ఉండేది. దీంతో పాటు చాలా గ్రామాలకు రోజుల తరబడి రాకపోకలు నిలిచేవి. సమస్య పరిష్కరించాలని గత టీడీపీ హయాంలో పాలకులకు పలు మార్లు గ్రామస్తులు వినతులు అందజేసినా ఫలితం లేకుండా పోయింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా గ్రామాల్లోని ప్రమాదకర వాగులు, గెడ్డలపై వంతెనలు, కల్వర్టుల నిర్మాణాలపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా రంపచోడవరం డివిజన్‌లో పలు ప్రమాదకర వాగులపై కల్వర్టుల నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపగా, ప్రభుత్వం స్పందించి వెంటనే రూ.2.5కోట్లు నిధులు మంజూరు చేసింది. ప్రస్తుతం డివిజన్‌లోని అన్ని ప్రాంతాల్లో ప్రతిపాదనలు చేసిన కల్వర్టు, వంతెనల నిర్మాణ పనులు పూర్తయ్యాయి. వర్షాకాలం వస్తోందంటే ఎంతో ఆందోళన పడేవారం అని, నేడు వంతెనలు పూర్తి కావడంతో ఆ ఇబ్బందులు తొలగాయని గ్రామస్తులు చెబుతున్నారు. నేడు వంతెనలను తలపిస్తు కల్వర్టు పనులు పూర్తికావడంతో సర్వత్రా సంతోషం వ్యక్తం అవుతోంది.

గ్రామాలకు మార్గం సుగమం

ప్రమాదకర వాగుల్లో రాజవొమ్మంగి నుంచి అప్పలరాజుపేట, అమ్మిరేఖల, కిమ్మిలిగెడ్డ, కొత్తవీధి తదితర గ్రామాలకు వెళ్లే రహదారిపై గల పిసిని కాలువ ఒకటి. పిసిని కాలువపై రూ.25 లక్షల వ్యయంతో కల్వర్టు నిర్మాణం పూర్తి కావడంతో దాదాపు ఐదు గ్రామాలకు చెందిన గిరిజనులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇదే తరహాలో లబ్బర్తి రహదారిపై రూ.25లక్షలు, జడ్డంగి నుంచి చిన్నయ్యపాలెం వెళ్లే రహదారిపై రూ.16లక్షలతో, చిన్నయ్యపాలెం నుంచి సింగంపల్లి వెళ్లే రహదారిపై గల వాగుకు రూ.16లక్షలతో శ్లాబ్, కల్వర్టుల నిర్మాణం పనులు పూర్తయ్యాయి. ఆయా గ్రామాల ప్రజలకు రహదారి, రవాణా కష్టాలు తీరాయి అంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో రోడ్డు కోతకు గురవుతున్న స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట రూ.7లక్షల వ్యయంతో కల్వర్టు నిర్మాణం కూడా గతేడాది పూర్తయ్యింది. ఇవి కాక రంపచోడవరంలో సీమగండి నుంచి దారగూడెంల మధ్య రూ.35లక్షల వ్యయంతో లోలెవెల్ కాజ్‌వే, వై.రామవరం మండలంలో దుంపవలస నుంచి బూసికొండ మధ్య రూ.40లక్షలతో హైలెవెల్ బ్రిడ్జ్, వలసరోడ్ జంక్షన్ నుంచి రవ్వగెడ్డ మధ్య రూ.40లక్షలతో మరో వంతెన, అడ్డతీగల మండలంలో బొడ్లంక నుంచి లోతా వారివీధి రోడ్డుపై రూ.20లక్షలతో శ్లాబ్, కల్వర్ట్ నిర్మాణాలు పూర్తికాగా రహదారి కష్టాలు గట్టెక్కాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సమస్యల పరిష్కారానికి వినతి

పెదబయలు: గోమంగి పంచాయతీలో పలు సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే చెట్టి పాల్గుణను కోరామని జెడ్పీటీసీ సభ్యుడు కూడ బొంజుబాబు, వైఎస్సార్‌సీపీ యువజన విభాగ జిల్లా కార్యదర్శి బొండా విజయ్‌కుమార్, ఉప సర్పంచ్ మత్యకొండబాబు తెలిపారు. ఎమ్మెల్యే పాల్గుణను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పంచాయతీలో సమస్యలను తెలియజేశామన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎమ్మెల్యే పాల్గుణ చొరవతో గోమంగి అభివృద్ధి జరిగిందన్నారు. దశలవారీగా సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలియజేశారన్నారు.

కోడిపందెంరాయుళ్లు అరెస్టు

అనకాపల్లిటౌన్ : కోడూరు శివారులో కోడిపందాలాడుతున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్‌ఐ నరసింగరావు ఆదివారం తెలిపారు. ఎస్‌ఐ అందించిన వివరాలిలా ఉన్నాయి. కోడిపందాల స్థావరంపై దాడులు నిర్వహించి, ఇద్దరిని అదుపులోకి తీసుకుని, వారి నుంచి మూడు కోళ్లు, రూ.2,100 నగదు స్వాధీనపరుచుకుని, కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. అసాంఘిక శక్తులపై ప్రజలు సమీప పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించి, సహకరించాల్సిందిగా కోరారు.

21న మండల సమావేశం

అడ్డతీగల: మండల సర్వసభ్య సమావేశం ఈనెల 21వ తేదీన నిర్వహించనున్నట్టు ఎంపీడీవో కె.బాపన్నదొర ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆ రోజు ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. ఎంపీపీ బొడ్డపాటి రాఘవ అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సమావేశానికి అన్ని ప్రభుత్వ శాఖల మండలస్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమీక్షతో పాటు ఆయా ప్రాంతాల్లోని వివిధ సమస్యలను సమావేశంలో చర్చించనున్న దృష్ట్యా అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి రావాలన్నారు.

దుకాణదారులకు నోటీసులు


దుకాణదారుడికి నోటీసు అందిస్తున్న పంచాయతీ సిబ్బంది

చింతపల్లి: మండల కేంద్రంలో రోడ్డుకు ఇరువైపులా కాలువలపై ఉన్న సిమెంట్ పలకలను తొలగించాలని దుకాణాదారులకు ఆదివారం కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. కాలువలపై పలకలు ఉండటం వలన పారిశుధ్య నిర్మూలన కోసం కాలువలు పూడిక తీసి శుభ్రం చేసేందుకు కష్టంగా మారిందని పేర్కొన్నారు. ఈ మేరకు పలు కాలువలపై ఏర్పాటుచేసిన దుకాణాలకు సంబంధించి ఆయా యజమానలకు నోటీసులు అందజేశామన్నారు. వారు వెంటనే స్పందించి నిర్మూలించాలని లేనిపక్షంలో పంచాయతీ అధికారులు తగిన చర్యలు తీసుకోంటారని హెచ్చరించారు.

ఆంజనేయస్వామికి పూజలు

అడ్డతీగల: పవనగిరి క్షేత్రంలోని ఆంజనేయస్వామి మందిరంలో స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. లోక కల్యాణార్థం, ప్రజలు సుఖ సంతోషాలు కలగాలని కాంక్షిస్తూ స్వామి వారికి ప్రత్యేక పూజలు, హోమాలు చేసినట్టు పవనగిరి క్షేత్రం వ్యవస్థాపకులు తణుకు వెంకటరామయ్య తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారని, ప్రసాద వితరణ చేసినట్టు పేర్కొన్నారు.

వచ్చే నెల 16న మోదమాంబ పండగ


కె.జె.పురంలో మోదమాంబకు పూజలు చేస్తున్న భక్తులు

మాడుగుల రూరల్: కె.జె.పురంలో మోదమాంబ అమ్మవారి పండగ వచ్చే నెల 16వ తేదీన నిర్వహించేందుకు గ్రామ పెద్దలు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు తీర్మానించారు. ఈ మేరకు స్థానిక రామాలయంలో సమావేశమై పండగ నిర్వహణకు గాను ఉత్సవ కమిటీని ఏర్పాటు చేశారు. ఉత్సవ కమిటీ చైర్మన్‌గా కాళ్ల అప్పలనాయుడు, ఉపాధ్యక్షుడిగా రాపేట జోగినాయుడు, కోశాధికారిగా శరగడం ఆదిబాబులను ఎన్నుకున్నారు. వీరితోపాటు ఉత్సవ కమిటీ సభ్యులుగా మద్దాల వెంకట సత్యనారాయణ, భీశెట్టి కోటిప్పారావు, ఆడారి వెంకట్రావు, సూరిశెట్టి గోవిందరాజు, భీశెట్టి వాసు, ఆడారి మధు, ఆడారి గంగునాయుడు, ఆడారి శంకరరావు, రాపేట శంకరరావు, సూరిశెట్టి అచ్చింనాయుడు ఉన్నారు. సమావేశంలో సర్పంచ్ జామి రమణబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు కాళ్ల రాము, ఉప సర్పంచ్ కాళ్ల కోటమ్మ, జగన్, నాయకులు మళ్ల కన్నబాబు, ఆడారి కన్నారావు, ఆడారి నూక గణేష్ పాల్గొన్నారు.

మోదమాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు

మాడుగుల రూరల్: కె.జె.పురం మోదమాంబ ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక చెరకు కాటా ఆవరణలో నూకాంబికకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎం.కె.వల్లాపురం చెరకు కాటా ఆవరణలో మోదమాంబకు, సాగరంలో మోదమాంబకు ఒడ్డు పండగలు నిర్వహించారు.

ఎంఈవోలకు బదిలీలు


బోడంనాయుడు

కొయ్యూరు: కొయ్యూరు ఎంఈవోగా విధులు నిర్వహిస్తున్న గెమ్మెలి బోడంనాయుడుకు చింతపల్లి బదిలీ అయింది. ఇంత వరకు కొయ్యూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా చేస్తున్న పి.ప్రసాద్ చింతపల్లి ఇన్‌చార్జి ఎంఈవోగా పనిచేస్తున్నారు. గతంలో బోడంనాయుడు కొయ్యూరు ఎంఈవోగా పనిచేస్తూ చింతపల్లి ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహించారు.

అనంతగిరి: మండలంలోని విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వహించిన ఎల్.బి.వెంకటరావుకు విశాఖ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ములగాడకు బదిలీ అయింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వెంకటరావుకు మండల విద్యాభివృద్ధి బలోపేతానికి ఆహర్నిశలు శ్రమించి, విశిష్ట సేవలను అందించారని పలువురు ఉపాధ్యాయులు కొనియాడారు. ప్రస్తుతం ఆయన స్థానంలో ఇంకా ఎవరు బాధ్యతను స్వీకరించలేదు.

వైభవంగా పసర్ల మోదమ్మ పండగ


సత్యవరం పసర్ల మోదమ్మ ఆలయం వద్ద పశువులు

మాడుగుల: సత్యవరంలో ఆదివారం పసర్ల మోదకొండమ్మ పండగ వైభవంగా నిర్వహించారు. మూడేళ్లకోసారి నిర్వహించే ఈ పండగలో పెద్ద ఎత్తున రైతులు తమ పశువులను ఆలయానికి తోలుకెళ్లారు. అక్కడ వసంతకంతో పూజలు చేసి అనంతరం పశువులపై జల్లారు. ఇలా చేయడం వల్ల పశువులకు ఎటువంటి రోగాలు దరి చేరవని ఈ ప్రాంత రైతుల విశ్వాసం.

కొత్తకోటలో అన్నసమారాధన

రావికమతం: కొత్తకోట దుర్గాదేవి ఆలయం వద్ద ఆదివారం భారీ శాంతి అన్నసమారాధన జరిగింది. ఈ నెల 15, 16 తేదీల్లో ఆలయ 13వ వార్షికోత్సవం నిర్వహించారు. దీన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామస్తులేగాక పలు గ్రామాల నుంచి వేలాది భక్తులు హాజరయ్యారు. తొలుత పూజలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

ఘనంగా కనకదుర్గమ్మ ఆలయ వార్షికోత్సవం


పూజలు చేస్తున్న భక్తులు

కె.కోటపాడు: చౌడువాడలో కనకదుర్గమ్మ ఆలయ పదో వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పులిబంటి అప్పారావు, ఎంపీటీసీ ఏటుకూరి రాజేష్ తదితరులు పూజలు చేశారు.

వాక మరిడమ్మకు వేతనదారుల పూజలు


మర్రిచెట్టు వద్ద పూజలు చేస్తున్న ఉపాధి వేతనదారులు

కె.కోటపాడు: వీఆర్పీ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఆదివారం చౌడువాడలో వాక మరిడమ్మ పండగ ఘనంగా నిర్వహించారు. ఏటా ఖరీఫ్ సాగు ప్రారంభ కాలంలో ఉపాధి వేతనదారులు ఆరేళ్లుగా ఈ పండగ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

పడమటమ్మకు ప్రత్యేక పూజలు



కశింకోట : మండలంలోని విసన్నపేట వద్ద వెలసిన పడమటమ్మకు ఆదివారం ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. గురువు పెనిమిటి సాంబమూర్తి ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిపారు. ఈ సందర్భంగా అమ్మ వారిని అందంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై, అమ్మవారిని దర్శించుకుని, పూజలు చేశారు.

ఉన్నత చదువులు అభ్యసించాలి


డొంకరాయిలో విద్యార్థులకు జేవీకే కిట్లను పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

వై.రామవరం: మండలంలోని బొడ్డగండి పంచాయతీ, డొంకరాయి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత, ఎంపీపీ, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో సుమారు 300 మంది విద్యార్థులకు ఆదివారం జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. ఆయా పాఠశాలల హెచ్‌ఎంల అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి వెంకటలక్ష్మి, ఎంపీటీసీలు వీరమళ్ల సుబ్బలక్ష్మీ, వెలుగూరి ప్రసాదరెడ్డి, కరక వెంకటరమణ, కో–ఆప్షన్ సభ్యుడు ముక్క రమణ, సర్పంచ్ సంధ్యారాణి ముఖ్య అతిథులుగా పాల్గొని, వారి చేతుల మీదుగా విద్యార్థులకు కిట్లను అందజేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతు విద్యార్థుల కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అనేక పథకాలు అమలుచేస్తున్నారని, దీన్ని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. నాయకులు సయ్యద్ షాజహాన్, కరణం కనకరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు


గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న హుకుంపేట జెడ్పిటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం

అరకులోయ రూరల్: అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని హుకుంపేట జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం తెలిపారు. మండలంలో బస్కి పంచాయతీ బంసుగూడ, గొందిగూడ గ్రామల్లో ఆదివారం పర్యటించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏజెన్సీలో గత ప్రభుత్వాలు ఏనాడు చేయని అభివృద్ధి, సంక్షేమ పథకాలను జగనన్న ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తోందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించి, జగన్‌మోహన్‌రెడ్డిను మరలా ముఖ్యమంత్రి చేసేందుకు అందరూ మద్దతు తెలియజేయాలని కోరారు. నాయకులు రామ్మూర్తి, గ్రామస్తులు పాల్గోన్నారు,

అవార్డు గ్రహీత రమణకు అభినందనలు


ఆవార్డు అందుకుంటున్న రమణ

చింతపల్లిరూరల్: మండల కేంద్రంలో వివిధ సేవ కార్యక్రమాలుతో పాటు, బాల్య వివాహాల నిర్మూలన మీద వ్యాసం రాసినందుకు గాను దూనబోయేన రమణకు సామాజిక విశిష్ట సేవా భూషణ్ పురష్కారం అందుకున్నారు. ఈ పురష్కారాన్ని లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా వారు శనివారం బాపట్లలో అందజేశారు. ఎంపిక చేసిన వివిధ రకాల సేవ కార్యక్రమాలు, వ్యాసాల రాసిన వారికి అవార్డులు అందించారు. ఇందులో భాగంగా దూనబోయేన రమణకు బాపట్ల ఐసీడీఎస్ పీడీ ఉమా, బాపట్ల సీఐ కృష్ణయ్య, గ్రేస్ ఫౌండేషన్ చైర్మన్ షాలేంరాజు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా రమణకు పలువురు అభినందనలు తెలిపారు.

సీపీఐఎంఎల్ నేతలకు నివాళి


మాట్లాడుతున్న నాయకుడు మస్తాన్

గంగవరం: నెల్లిపూడి గ్రామంలో సీపీఎంఎల్ న్యూ డెమొక్రసీ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో సీపీఐఎంఎల్ నేతలు ఎం.వి.ప్రసాద్, వసంత అక్కల వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రగతిశీల కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి షేక్ మస్తాన్ మాట్లాడుతూ భూ ఉద్యమాల్లో ప్రసాద్, వసంతక్కలు చేసిన కృషి మరవలేమన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్, వసంత అక్కల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. నేతలు దుర్గాప్రసాద్, ప్రకాష్ , సత్తిబాబు, సోమ్మన్న, పాపన్న, బాబారావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షపై అవగాహన అవసరం


మాట్లాడుతున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకులోయ రూరల్: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు మరింత త్వరితగతిన పరిష్కారమవుతాయని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ చెప్పారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన పార్టీ నాయకులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్గుణ మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువ అవడనికి జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి మండలంలో మండల కన్వీనర్‌ల ఆధ్వర్యంలో నిర్వహించే జగనన్న సురక్ష కార్యక్రమానికి సచివాలయం సిబ్బంది, గృహసారథులు, సచివాలయం కన్వీనర్లు, గ్రామ వలంటీర్లు, ప్రజా ప్రతినిధులు విధిగా పాల్గొవాలన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మండల పరిషత్ అధికారులను ఆదేశాలు ఇచ్చిందన్నారు.ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అమలుతీరును తెలుసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. వైస్ ఎంపీపీ రామన్న, నాయకులు సొంబ, నర్సింగ్, రామారావు, సింహచలం తదితరులు పాల్గొన్నారు.

నేడు సతకంపట్టు దుర్గామల్లేశ్వరుల కల్యాణం

అనకాపల్లిటౌన్ : గవరపాలెం సతకంపట్టు శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దుర్గా మల్లేశ్వర స్వామివారి కల్యాణం సోమవారం సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకుడు పి.వి.రమణ తెలిపారు. ఆలయ ఆవరణలో ఆదివారం స్వామివారి కల్యాణమహోత్సవంలో భాగంగా వ్యాపారవేత్తలు నాయుడు, యుగంధర్, పూర్ణ, అబ్బులు దంపతులు లక్ష్మీగణపతి హోమం, గోపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ 6వ వార్షికోత్సవంలో భాగంగా మూడు రోజులుగా స్వామివారికి వివిధ రకాలైన ప్రత్యేక పూజాకార్యక్రమాలు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. స్వామివారి కల్యాణంలో పాల్గొనే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కర్రి సన్యాసినాయుడు, ఆలయ నిర్వాహకుడు కాండ్రేగుల నాయుడు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

వేణుగోపాలుడి కల్యాణం నేడు

- రేపటి నుంచి జగన్నాథ రథయాత్ర మహోత్సవాలు

అనకాపల్లిటౌన్ : స్థానిక గవరపాలెం జగన్నాథస్వామి రథయాత్ర మహోత్సవ కార్యక్రమాలు ఈ నెల 20 నుంచి 29 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో కీర్తి ఆదినారాయణ తెలిపారు. ఆదివారం ఆలయ ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 19న ఆలయ ప్రధాన అర్చకులు బంకుపల్లి సత్యనారాయణ పర్యవేక్షణలో రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 20న స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉదయం 10.15కు జగన్నాథ స్వామి ఆలయం నుంచి గవరపాలెం పెరుగుబజార్, గాంధీబొమ్మ జంక్షన్, మళ్లవీధి, గూడ్స్‌రోడ్డు వరకు రథోత్సవం కొనసాగుతుందన్నారు. గూడ్స్‌రోడ్డులోని ఇంద్రద్యుమ్న హాల్లో జగన్నాథస్వామికి ఈ నెల 29 వరకు ప్రతి రోజూ దశావతరాల రూపంలో అలంకరించి, భక్తులకు దర్శనం కల్పించనున్నట్లు వెల్లడించారు. 29న భారీ అన్నసమారాధన అనంతరం, తిరుగు రథయాత్ర నిర్వహిస్తామన్నారు.